
హేరంబ చిత్ర మందిర్

పులిబిడ్డ

దర్శకత్వం
వి. మధుసూదనరావు

నిర్మాత
నాదు శేషగిరిరావు

1981



నటవర్గం

కృష్ణంరాజు - శ్రీదేవి

సత్యనారాయణ - ప్రభాకరరెడ్డి - షావుకారుజానకి - అంజలీదేవి
అర్జాజనార్దనరావు - సి.హెచ్. నారాయణరావు - భీమరాజు
సిలోన్‌మనోహర్ - సుధాకర్ - జగ్గు - శ్రీరాజ్ - వీరభద్రరావు
నర్రా వెంకటేశ్వరరావు - వల్లం నర్సింహరావు - చంద్రరాజు

సాంకేతిక వర్గం

కథ	ఆంజనేయ పుష్పానంద్
మాటలు	డి.వి. నరసరాజు
పాటలు	ఆచార్య ఆత్రేయ - వేటూరి సుందరరామమూర్తి
సంగీతం	చక్రవర్తి
నేపథ్యగాయకులు	యస్.పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల
స్టిల్స్	శ్యామలరావు
పబ్లిసిటీ డిజైన్స్	ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటీ	లక్ష్మీపబ్లిసిటీస్
పబ్లిసిటీ ఇన్‌చార్జి	మోహన్ కుమార్
ప్రొడక్షన్ మేనేజర్స్	ఎం. మోహనరెడ్డి, బత్తుల సూర్యనారాయణ
అసోసియేట్ డైరెక్టర్	కె. సదాశివరావు
అసిస్టెంట్ డైరెక్టర్	ఎం. శేఖరరెడ్డి
అసోసియేట్ ఎడిటర్	జె. రామయ్య
నృత్యం	శ్రీను
కళాదర్శకుడు	భాస్కరరాజు
ఎడిటర్	డి. వెంకటరత్నం
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	వి. యస్. ఆర్. స్వామి
నిర్మాత	నాచు శేషగిరిరావు
దర్శకత్వం	వి. మధుసూధనరావు

హేరంబ చిత్ర మందిర్

"పు లి బి డ్డ"

క థా సం గ్ర హం

తన సృష్టి నిరంతరాయంగానూ, అనంతంగానూ, సాగిపోవడానికి సృష్టికర్త కల్పించిన దివ్య సూత్రం, తల్లీ బిడ్డల అనురాగం!

ఆ అనురాగమే లేకపోతే - సృష్టి ఏనాడో ఆగిపోయివుండేది.

బిడ్డకు కొంత వయసు వచ్చాక, పశు పక్ష్యాదులలో అనురాగబంధం తెగిపోతుంది. కాని మానవులలో అలాకాదు. ఆ జన్మాంతరం స్థిరంగా నిలిచిపోతుంది.

ఏళ్ళతరబడి తన కన్నతల్లిగా ప్రేమించి ఆరాధించిన స్త్రీమూర్తి ఒక్కసారి తన కన్నతల్లి కాదని తెలిస్తే - ఆ బిడ్డలో కలిగే స్పందన ఎలాంటిది?

తన కన్నబిడ్డను శాశ్వతంగా మరెవరికో అప్పజెప్పి కన్నతల్లి మరచిపోగలదా?

పెంపుడు బిడ్డను కన్నబిడ్డకన్న మిన్నగా ప్రేమించి, పెంచగల తల్లులున్నారా?

మానవ జాతికి సహజమైన ఈ అనురాగ బంధం వరమా? - శాపమా?

ఈ సమస్యల్ని హృదయంగమంగానూ, రసవత్తరంగానూ చిత్రించిన కుటుంబగాథా చిత్రం.

హేరంబ చిత్రమందిర్ సమర్పించు

"పు లి బి డ్డ"

- పాటలు -

పాట 1 రచన వేటూరి,

పాడినవారు పి. సుశీల

పల్లవి : బుజ్జిపాపా.... బుల్లిపాపా బొజ్జనిండా పాలుతాగి పండుకోమ్మా

చంటిపాపా.... కొంటెపాపా అల్లరింక, చాలుగానీ నిద్దరోమ్మా.

చరణం : బస్కీల వీర కుస్తీ కుమారా - ఉంగ ఉంగ ఉగ్గుపడతరారా

ఓ సాముశేల నాసామిరారా - టింగురంగా సిగ్గుపడతావేరా

గిల్లి జోలల్లు నే పాడనా - తల్లి ముద్దుల్లోనే ముంచనా

కోపమొచ్చినా.... తాపమొచ్చినా . ధూపమెయ్యనా

జిడ్డునాయనా బొడ్డుకోయనా పేరుపెట్టనా నిద్దరోమ్మా... ||

చరణం : వ్యాయామభీమ- వస్త్రాదుసోమా- దండాలెడతా పందేలింక ఆపరా

పరువాలపాప పొదుగింటిదీపా- ఆరాటాలు అయాసాలు మానరా

బుజ్జిగా లాల నే పొయ్యనా - వెచ్చగా చిచ్చి నే కొట్టనా

కాలుబెణికినా.... కీలువిరిగినా.... కాపుకాయనా

పుష్టి నాయనా దిష్టితీయనా చుక్కపెట్టనా నిద్దరోమ్మా....||

పాట 2 రచన : వేటూరి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు: నడుమా... కన్నెలేడినడుమా - సన్నజాజి తొడిమా....

ఉందో లేదో ఉయ్యాలరో - ఊగుతుంటె జాజిపూల జంపాలరో

ఆమె ; నడుమే కన్నెలేడి నడుమే - సన్నజాజి తొడిమే....

ఉండీ లేని ఉయ్యాలరో - ఊగుతుంటె జాజిపూల జంపాలరో||

అతడు : మోములోన చందమామ గోముగున్నాది

మొజుతీరా గున్నమల్లె నవ్వుతున్నాది

యింతకన్న ఏముంది ఎక్కడైనా

ఏ చుక్కకైనా ఎంత చక్కనైనా

ఆమె కళ్ళే తారకలంటావు – కలలే కోరిక లంటావు

అంటుమల్లె తీగల్లె అంటుకుంటే

వొళ్ళు ఝల్లు మంటే పైట వెల్లువైతే నడుమా॥

ఆమె : అర్ధరేయి నిద్దరేమొ నిద్దరోతుంది

పొద్దుకూడ ముద్దుకేక పొదవమంటుంది

యింతకన్న చెప్పలేని చక్కనోడా

చేత చిక్కినోడా తేనె చుక్కలోడా

అతడు : కౌగిలి యిల్లను కుంటావు – కవితే కౌగింతలంటావు

కొండ మల్లె పువ్వులాగా నవ్వుతుంటే

ఎండ వెన్నెలైతే – వేడి చల్లనైతే ॥నడుమా॥

పాట 3 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : కాశీ విశ్వనాధా... ! తండ్రీ విశ్వనాధా ... !

నువ్వే తండ్రివైతే.... నా తల్లి విశాలాక్షి నువ్వేనాకుసాక్షి ॥

చరణం : కడుపున ఉండి కాలదన్నితే జన్మను ఇచ్చింది
కాళ్లమీద పడి తల్లీ అంటే కాదు పొమ్మంది.
పేగును తెంచిన అదే త్యాగం ప్రేమను తుంచిందా
అది అంతరాత్మనే నులిమేసిందా
ఇక సత్యమన్నదే కరువౌతుందా కాశీవిశ్వనాథా..॥

చరణం : దేహం రూపం ప్రాణ సర్వం విశాలాక్షి భిక్ష
అన్నం పున్నం ఎరుగని నాకు అన్నపూర్ణరక్ష
ఇద్దరు తల్లుల ముద్దులబిడ్డకు ఇది అగ్నిపరీక్ష
ఒడి చేర్చుకోవా అమ్మా నన్ను
గుడిలోని తండ్రే మనకు తీర్పు.... కాశీ విశ్వనాథా....॥

పాట : 4 రచన : వేటూరి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు: వెయ్యి వెయ్యి వంతెన వాలు వాలు పక్కన
అందమైన వలపుంది అందుకుంటె పిలుపుంది
మనసుంటె వచ్చి వాలు నాపక్కన

ఆమె : వెయ్యి వెయ్యి వంతెన వాలు వాలు పక్కన
పలకరింత కలిసింది పులకరింత తెలిసింది
మనసుంటె వచ్చివాలు నా పక్కన

అతడు: వెచ్చ వెచ్చగుండమని నిచ్చెనన్నది.
వయసు వయసు ందుకే కలుపుతున్నది

ఆమె : కాదంటె వూరుకోదు పగలైన ఎండరాదు
పద పద పద పద మంటది జోడుచలి
రెప రెప రెప రెప మంటది చూడుగిలి

ఆమె : ఎక్క ఎక్క నిచ్చెన వాలు వాలు పక్కన
అందమైన వలపుంది అందుకంటె పిలుపుంది
రానంటె వూరుకోను చచ్చినా

అతడు: ఎక్క ఎక్క నిచ్చెన వాలు వాలు పక్కన
పలకరింత కలసింది పులకరింత తెలిసింది
చలివున్న చెలివుంటె భలే వెచ్చన

ఆమె : వచ్చె వచ్చె నల్ల మబ్బు పిల్లగాలికి
వచ్చి తెచ్చె వలపు జబ్బు పిల్లగాడికి

అతడు: గొడుగైనా ఆపలేదు గోడపైనా ఆదిపోదు
ఉహూ. ఉహూ. ఉహూ. ఉహూ మంటది పాడుచలి
తహ తహ తహ తహ మంటది పడుచుగిలి ఎక్క ఎక్క॥

పాట 5 రచన : వేటూరి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం పి. సుశీల

అతడు : మనసంతా మంగళవాద్యాలే - ఈ వేళ కళ్యాణ శుభమంత్రాలే
అనురాగ గీతాల సుమమాలలల్లి

ఆమె : అనుబంధ గంధాలు మనమీదచల్లి దేవతలే దీవించువేళ॥

అతడు : చిగురుటాకుల పందిరిలోన - చిలకపాప పేరంటంలో
కోయిలమ్మ మేళంపెట్టి - కొంగు కొంగు ముడిపడుతుంటె

ఆమె : ఆనందభాష్పాల పుష్పాక్షంతలతో - ఆశీర్వదించేనులే ఈ వసంతం
ఆరారు ఋతువులు ఇకమనకు సొంతం - ఇకమనకు సొంతం
॥మనసంతా॥

ఆమె : కలలు పండి గెలలేస్తుంటే - కళ్లు నన్ను నిలవేస్తుంటే
ఇద్దరొకటై గదిలోచేరి - నిద్దరకోసం వెతుకుతువుంటె

అతడు : ఏడేడు అడుగుల సప్తస్వరాలు - నా ముద్దుమురిపాల మధురాక్షరాలు
ఎనలేని ప్రేమకు ఎన్నోన్నివరాలు - ఎన్నోన్నివరాలు ॥మనసంతా॥



వి.మధుసూదనరావు
1981
6